# బాధ్యతలు స్వీకరించిన అధికారులు

కోల్‌సిటీ/ఫర్టిలైజర్ సిటీ/జ్యోతినగర్/కమాన్‌పూర్/ఓదెల/ కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 16: రామగుండం కార్పొరేషన్ కమిషనర్‌గా సీహెచ్ శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అధికారులతో కార్పొరేషన్ భౌగోళిక ప్రమాణాలు, ఇక్కడి రాజకీయ పరిస్థితులు, పెండింగ్ ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. గోదావరి తీరాన సమ్మక్క–సారలమ్మ జాతర ప్రదేశాన్ని త్వరలో సందర్శించి పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకుంటానని లిపారు. అనంతరం మేయర్ అనిల్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఇక్కడి పరిస్థితులపై చర్చించారు. ఆ తర్వాత కార్పొరేషన్ అధికారులు, పలువురు కార్పొరేటర్లు కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ

గోదావరిఖని సబ్ డివిజన్ ఏసీపీగా మడత రమేశ్ బాధ్యతలు స్వీకరించారు. 1995 బ్యాచ్‌కి చెందిన రమేశ్ గతంలో గజ్వేల్ ఏసీపీగా పనిచేశారు. ఏసీపీని కలిసిన సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీపీసీ ఠాణా ఎస్ఐగా టీ ఉదయ్ కిరణ్, కమాన్‌పూర్ ఎస్ఐగా మామిడాల చంద్రశేఖర్, పొత్కపల్లి ఎస్ఐగా జీ అశోక్‌రెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ గా ఓంకార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయా ఠాణాల సిబ్బంది వారికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బడ్జెట్ సమావేశం వాయిదా

కోల్‌సిటీ, ఫిబ్రవరి 16: రామగుండం నగర పాలక సంస్థ వార్షిక బడ్జెట్ సమావేశం వాయిదా వేసినట్లు మేయర్ అనిల్ కుమార్ తెలిపారు. 2023–24కు సంబంధించి సవరించిన, 2024–25కు ప్రతిపాదించిన బడ్జెట్‌ను పరిశీలించి ఆమోదించేందుకు శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేశారు. మూడు నెలల నుంచి వివిధ సమస్యలు, అభివృద్ధి పనులపై ఈ సమావేశాన్ని వేదికగా చేసుకొని ప్రశ్నించాలనుకున్న కార్పొరేటర్లు నిరాశను వ్యక్తం చేశారు. కాగా తిరిగి సమావేశం నిర్వహించే తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.**
**ARB NO. 446 OF 2022**
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
**T.Anand & Others** ...Opponents
**NOTICE**
To
**O-2 GANDAM RAMESH, S/o. G.POSHAM, Qr.No. T2-724, Thilak Nagar, Godavarikhani, Dist. Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.**
**ARB NO. 294 OF 2022**
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
**I.Srinivas & Others** ...Opponents
**NOTICE**
To
**O-2 NARAMALLA SADANANDAM, S/o. LAXMAIAH, H.No. 13-2-57, Thilak Nagar, Godavarikhani, Dist. Peddapalli.**
**O-4 VADIYALA SHIVA KUMAR, S/o. GUNDAIAH, Qr.No. D-2166, Thilak Nagar, Godavarikhani Dist. Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.**
**ARB NO. 444 OF 2022**
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
**T.Teja Kumar & Others** ...Opponents
**NOTICE**
To
**O-1 THIPPARAPU TEJA KUMAR, S/o. KOMARAIAH, Qr.No. MD-72/1004, Pothana Colony, 8incline Colony, Godavarikhani, Dist. Peddapalli**
**O-2 AVUNURI NARAYANA, S/o. A.BHEEMAIAH, Qr.No.MD-82/1148, Pothana Colony, 8incline Colony, Godavarikhani Dist. peddapalli.**
**O-3 GADDAM RAVI, S/o. RAMULU, Qr.No.MD-57/793, Pothana Colony, 8incline Colony, Godavarikhani Dist. peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.**
**ARB NO. 435 OF 2022**
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
**P.Ramya & Others** ...Opponents
**NOTICE**
To
**O-4 BEJJALA GATTAIAH, S/o. B.MALLAIAH, H.No. 16-9-214/2, Near Urwashi Theater, Kalyannagar, Godavarikhani, Dist. Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.**
**ARB NO. 296 OF 2022**
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
**T.Teja Kumar & Others** ...Opponents
**NOTICE**
To
**O-1 THIPPARAPU TEJA KUMAR, S/o. KOMARAIAH, Qr.No. MD-1004, Block: 72, Pothana Colony, 8incline Colony, Godavarikhani, Dist. Peddapalli**
**O-4 GADDAM RAVI, S/o. RAMULU, Qr.No.MD-793, Block:57, Pothana Colony, 8incline Colony, Godavarikhani Dist. peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.**
**ARB NO. 386 OF 2022**
Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
**K.Kiran Kumar & Others** ...Opponents
**NOTICE**
To
**O-1 KODURUPAKA KIRAN KUMAR, S/o. VIJAY KUMAR, H.No. 14-5-515, Parushuram Nagar, Godavarikhani, Dist. Peddapalli.**
**O-3 CHETLA SIVA KUMMAR, S/o. SATYANARAYANA, H.No. 18-4-1/1, Maruthi Nagar, Godavarikhani Dist. Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-AII

**PLOT FOR SALE**

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

**CHANGE OF NAME**

★I, **Kongari Soujanya, D/o. Kongari Mohan Reddy @ Padigela Soujanya W/o. Padigela Shankar Reddy** Age 27 years, R/o. H.No. 2-84/2, Gullapeta Village Jagtial Dist after Diversed changed my name as **Kongari Soujanya D/o. Kongari Mohan Reddy.**
NTK-316892

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# బీజేపీని ఓడిస్తేనే దేశానికి రక్ష

గోదావరిఖని/పెద్దపల్లి టౌన్/జూలపల్లి/ఓదెల/ సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: కేంద్రంలోని బీజేపీని ఓడిస్తేనే దేశం సురక్షితంగా ఉంటుందని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ ఇతర సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్‌బంద్‌కు మద్దతుగా పెద్దపల్లిలో భారీ ర్యాలీ తీశారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలో కార్మిక సంఘాలు కలిసి గ్రామీణ భారత్‌బంద్‌కు పిలుపునిచ్చినట్లు ట్రేడ్ యూనియన్ నాయకులు తెలిపారు. ఇక్కడ కార్మిక సంఘాల నాయకులు ఎరవెల్లి ముత్యంరావు, కడారి సునీల్, కే విశ్వనాథ్, అశోక్, రవీందర్, రత్నకుమార్, ఐ కృష్ణ, వెంటస్వామి, సాగర్, జ్యోతి, వై యాకయ్య, తాండ్ర సదానం దం, ఎండీ ఖాజా, సురేశ్, నరేశ్, పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లోభారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం వినతిపత్రం ఇచ్చారు. ఓదెల మండలం పొత్కపల్లి హైస్కూల్ లో యూఎస్‌పీఎస్ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్య పోరాట సమితి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు కార్యక్రమంలో సంఘ నాయకులు చందా రమేశ్, అమృత కిషోర్, శ్రీనివాస్, సులోచనాదేవి, జైపాల్‌రెడ్డి, రఘుపతి, రామకృష్ణ, రవి, పద్మావతి, రవీందర్, షబానాబేగం, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. జూలపల్లి లో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు ర్యాలీ తీశారు. తహసీ ల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సదయ్యకు వినతి పత్రం అందజేసి ఆందోళన విరమించుకున్నారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా నాయకుడు కల్లెపెల్లి అశోక్, బుదారపు ఉమారాణి, మంద ప్రేమలత, ఆసంపెల్లి బాణయ్య, రెడ్డిమల్ల నగేశ్, వైద్య సంపత్ పాల్గొన్నారు. గోదావరిఖని చౌరస్తా వద్ద ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా పోరాడు తామని కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు నాయకులు తోకల రమేశ్, మాతంగి రాయమల్లు, రాజేందర్, మార్త రాములు, ఇనుగాల రాజేశ్వర్, కోడిపుంజుల లక్ష్మి, రాయమల్లు, రాముల, మార్త రాధ, రాజయ్య తదితరులున్నారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వ ర్యంలో గోదావరిఖని లేబర్ కోర్టు పైలాన్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణ, నాయకులు ఈ నరేశ్, దుర్గయ్య, రవికుమార్, సాంబయ్య, చంద్రయ్య, శ్రీకాంత్, శివకుమార్, శ్రావణ్, ధర్మేందర్, రాకేశ్ తదితరులున్నారు.



పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లిలో ర్యాలీ తీస్తున్న నాయకులు

**గనులపై ఏఐటీయూసీ నిరసన**

కేంద్ర ప్రభుత్వ వైఖరిపై గనులపై గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసినట్లు ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోచం తెలిపారు. గోదావరిఖని భాస్కరరావు భవన్‌లో వారు మాట్లాడారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేర కు 12 డిమాండ్లతో సమ్మెకు దిగినట్లు తెలిపారు. సమా వేశంలో నాయకులు మహేశ్, మిట్ట శంకర్, సాయన్న, మానాల శ్రీనివాస్, పర్లపల్లి రామస్వామి, నాగేందర్, ప్రభుదాస్, బండి మల్లేశ్, సమ్మయ్య, రవి, నాయిని శంకర్, వెంకన్న, నరేశ్, తిరుపతి, దేవేందర్ రెడ్డి, జగదీశ్, నగేశ్ తదితరులున్నారు.

రామగిరి, ఫిబ్రవరి 16: సింగరేణి ఆర్జీ–3లో కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో ధరించి నిరసన తెలిపారు. కార్యకమంలో రమేశ్, సదానందం, రాజనర్సు, నర్సయ్య, లింగన్న, ఇమామ్, సంపత్, సత్తి, లక్ష్మి పాల్గొన్నారు.

**ఎన్టీపీసీలో విద్యుత్ ఉద్యోగులు..**

జ్యోతినగర్, ఫిబ్రవరి 16: రామగుండం ఎన్టీపీసీలో మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ప్లాంట్ మెయిన్ గేట్ ఏరియాలో, ఎన్టీపీసీ రెండో గేట్ 2 వద్ద మజ్దూర్ యూనియన్,ఎన్టీపీసీ జేఏసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలిపారు. ఇక్కడ ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. రామగుండంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

**కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి**

మంథని/ముత్తారం/రామగిరి, ఫిబ్రవరి 16: కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయంలో సీఐటీయూ నాయకులు డిటీ గిరి ప్రసాద్‌కు వినతి పత్రం ఇచ్చారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ రాస్తా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కు వితి ఇచ్చారు. ఇక్కడ ఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, అంగన్ వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు మల్యాల శోభ తదితరులు పాల్గొన్నారు.

**కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

రామగిరి మండలం సెంటినరీకాలనీలో సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఆర్జీ–3లో గని కార్మికులు పెద్ద సంఖ్యలో స్పందించి సమ్మెను విజయవంతం చేసినందుకు సీఐటీయూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్జీ-1,2 లో సమ్మె పాక్షికం

గోదావరిఖని/యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 16: దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణి సంస్థ ఆర్జీ–1లో శుక్రవారం సమ్మె పాక్షికంగా జరిగింది. సమ్మెకు ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ దూరంగా ఉన్నారు. కేవలం నల్ల బ్యాడ్జీల నిరసనకే వారు పరిమితం కావడంతో సమ్మె ప్రభావం కనిపించలేదు. సీఐటీయూ, హెచ్ఎంఎస్ సంఘాలు సమ్మెకు మద్దతుగా నిలిచి విజయవంతం కోసం ప్రయత్నాలు చేశాయి. ఆర్జీ–1లో మొదటి షిఫ్టులో 1665 మంది కార్మికులకు గానూ 819 మంది కార్మికులు మాత్రమే విధులకు హాజరయ్యా రు. 835 మంది కార్మికులు సమ్మెలోకి వెళ్లినట్టుగా సింగరేణి వర్గాలు తెలిపాయి. జీడీకే–1 గనిలో 328 మందికి 166 మంది, 2,2ఏ గనిలో 688 మందికి 361 మంది, 11వ గనిలో 576 మందికి 246 మంది విధులకు హాజరైనట్లు యాజమాన్యం తెలి పింది. మొదటి షిఫ్టులో చాలా మంది కార్మికులు సమ్మె జరుగుతుందని భావనతోనే విధులకు హాజరు కానట్లుగా తెలుస్తుంది. రెండవ షిఫ్టు నుంచి హాజరు శాతం పెరిగినట్లు పేర్కొంది. ఏ ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీలు సమ్మెకు దూరంగా ఉండడం, వారు యాజమాన్యంతో కుమ్మక్కైనట్లుగా స్పష్టమ వుతుందని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు.

**ఆర్జీ-2లో 62శాతం మంది ఉద్యోగుల హాజరు**

సమ్మె ఆర్జీ–2 ఏరియాలో సమ్మె పాక్షికంగా జరిగింది. డివిజన్‌లో మొదటి షిఫ్టులో 2200 మంది ఉద్యోగులకుగాను 13వందల మంది ఉద్యోగులు హాజరయ్యారు. డివిజన్ ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపడంతోపాటు బైక్ ర్యాలీ నిర్వహించారు.

## దిష్టిబొమ్మ దహనం

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 16: గోదావరిఖని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇటీవల జరిగిన ర్యాగింగ్‌ను నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవాం ర్యాగింగ్ భూతం దిష్టిబొమ్మను దహనం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతోనే ర్యాగింగ్ జరిగిందని, వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. ఇక్కడ జిల్లా సహాయ కార్యదర్శి మొలుగూరి నితీలేశ్, ఓరుగంటి రాహుల్, శంకర్, నీటు, సాయి చరణ్ ఉన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

పెద్దపల్లి, ఫిబ్రవరి16: సీపీఎస్ రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అఖిల భారత ఉద్యోగ సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో లంచ్ అవర్ ధర్నా చేశారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఎం సందీప్ రావు, ఆడెపు శ్రీనివాస్, కొమురయ్య, అయిరెడ్డి సందీప్ రెడ్డి, ఆకుల సురేశ్, విజయపాల్ రెడ్డి, అంజి, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, విష్ణువర్ధన్, శ్రీనివాస్, అనిత, శిల్ప రెడ్డి, స్వప్న, ప్రవీణ్, సురేందర్, రాజారత్నం, ప్రశాంత్ పాల్గొన్నారు.

## డీపీవోను కలిసిన పంచాయతీ అధికారులు

పెద్దపల్లి, ఫిబ్రవరి16: పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆర్ఏఎస్పీ లతను డీఎల్‌పీవోలు, ఎంపీవోలు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం డీపీవోను సమీకృత కలెక్టరేట్‌లోని తన చాంబర్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పెద్దపల్లి, మంథని డీఎల్‌పీవోలు వేణుగోపాల్, శంకర్, ఎంపీవోలు యూ సుదర్శన్, ఎం సమ్మిరెడ్డి, కే రమేశ్, వీ అనిల్ రెడ్డి, ఎండీ అరీఫ్ హుస్సేన్, వేణుమాధవ్, ఎస్‌కే అబ్దుల్ వాజీద్, ఎండీ సాబీర్‌పాషా, గోవర్ధన్ ఉన్నారు.

## కొడుకు చేతిలో తండ్రి హత్య

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 16: పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో శుక్రవారం రాత్రి యాదగిరి నాగారం ఓదెలు (55) కొడుకు రాజశేఖర్ చేతిలో హత్యకు గురయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగారం గ్రామానికి చెందిన ఓదెలు భార్య ముగ్గురు పిల్లలతో హన్మంతునిపేటలో నివసిస్తున్నాడు. ఓదెలు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కమీషన్ ఏజెంటుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. శుక్రవారం సమీప బంధువులు సమ్మక్క సారలమ్మకు చేసుకున్నారనే కారణంతో మద్యం తాగి వచ్చి భార్యతతో గొడవపడ్డాడు. తండ్రీ కొడుకుల మధ్య మాటా మాటా పెరుగగా, ఆవేశానికి లోనైన కొడుకు అందుబాటులో ఉన్న కత్తితో తండ్రిని పొడిచాడు. తీవ్రంగా గాయపడ్డ ఓదెలు అధిక రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్దపల్లి సీఐ కృష్ణ, ఎస్ఐ2 మల్లేశ్ చేరుకుని స్థానికులు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేశారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.


కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న అర్జీదారులు

# ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం

పెద్దపల్లి, ఫిబ్రవరి 16(నమస్తే తెలంగాణ): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మధ్యాహ్న భోజన సమయం తర్వాత ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. శుక్రవారం లంచ్ పూర్తి చేసుకొని కలెక్టరేట్‌లోకి వచ్చిన ముజామ్మిల్ ఖాన్ నేరుగా హెల్ప్ డెస్క్ వద్దకు చేరుకొని అక్కడ భూ సమస్య కోసం వచ్చిన బాధితుడిని పలకరించారు. అతని సమస్య తెలుసుకొని వెంటనే సంబంధిత తహసీల్దార్‌కు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం అక్కడే ఉన్న మరో బాధితుడు మంథని మండలం గుంజపడుగుకు చెందిన శ్రీనివాస్‌తో మాట్లాడారు. తాను మంథని మండలం గుంజపడుగులో గోశాల నిర్మించాలనుకుంటున్నానని, కానీ అనుమతి ఇవ్వడం లేదని చెప్పడంతో పత్రాలన్నీ పరిశీలించారు. అన్ని సరిగానే ఉన్నాయని ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారా. అని అడిగారు. ఎవ్వరికి చెప్పినా అనుమతి ఇవ్వడం లేదనడంతో వెంటనే డీటీసీపీ అధికారులు, టౌన్ ప్లానింగ్, గుంజపడుగు పంచాయతీ సెక్రటరీకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఎందుకు అనుమతి ఇవ్వడం లేదో రాత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.లంచ్ తర్వాత తన చాంబర్‌కు వెళుతూనే కలిసిన వారినల్లా పలకరిస్తూ మరికొందరి సమస్యలను సైతం ఆయన అక్కడికక్కడే పరిష్కారం చూపారు. దీంతో కలెక్టరేట్‌కు వచ్చిన వారు ఆనందం వ్యక్తం చేశారు.


# పేదలను ఆదుకుందాం.. కానుక ఇద్దాం


మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

- **బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

పెద్దపల్లి, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పేదలను ఆదుకుందామని, కారణజన్ముడికి కానుకగా ఇద్దామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ఇతర నాయకులతో ఆయన మాట్లాడారు. 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా శనివారం జిల్లావ్యాప్తంగా పేదలకు సహాయ కార్యక్రమాలను నిర్వహిద్దామని చెప్పారు. తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసి, మధ్యాహ్నం 2 గంటలకు స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో వేడుకలు నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై సర్కారును నిలదీయాలన్నా.. ప్రజలకు మేలు కలగాలన్నా.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశ్నించే బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు పెంట రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు పీటీ స్వామి, పీట్ల గోపాల్, ఉప్పు రాజ్‌కుమార్, పీ. భాస్కర్, మెతుకు దేవరాజ్, జక్కుల తిరుపతి, నూతి తిరుపతి, సత్యనారాయణ, చిలుకలపల్లి శ్రీనివాస్, నారదాసు విజయ్, ఒడ్డుపల్లి శ్రీనివాస్, అల్లం రాజన్న, అశోక్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడికి నివాళి


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి, నాయకులు

సుల్తానాబాద్,ఫిబ్రవరి16:సుల్తానాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముత్యం సునీత భర్త, బీఆర్ఎస్ నాయకుడు రమేశ్‌గౌడ్ శుక్రవాం గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహంపై పూలు చల్లి నివాళురలర్పించారు. ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్‌లతో పాటు కౌన్సిలర్లు, పట్టణ, ప్రజలు పరామర్శించారు. సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా కొనసాగుతున్న సునీతపై ఇటీవలే అవిశ్వాసం నెగ్గింది. దీంతో ముత్యం రమేశ్‌గౌడ్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో మృతి చెందినట్లు బంధువులు, కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు. రమేశ్‌కు భార్య సునీతతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చురుకైన నాయకుడిగా రమేశ్‌గౌడ్ వ్యవహరించారు. పార్టీ అదేశాలకు అనుగుణంగా, తుచతప కుండా పని చేసే వ్యక్తిగా గుర్తింపు పొందారు.

## మంథని మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లపై నెగ్గిన అవిశ్వాసం

మంథని, ఫిబ్రవరి 16: మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌లపై 9 మంది కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారిగా మంథని ఆర్డీవో హనుమానాయక్ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మాన సమావేశం శుక్రవారం నిర్వహించారు. 9 మంది కౌన్సిలర్లు హాజరు కాగా చైర్ పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు కౌన్సిలర్లు గర్రెపల్లి సత్యనారాయణ, కాయితి సమ్మయ్య గైర్హాజరయ్యారు. అనంతరం ఆర్డీవో ముందుగా చైర్ పర్సన్, అనంతరం వైస్ చైర్మన్ల అవిశ్వాసానికి తీర్మానం చేయగా 9 మంది తమ మద్దతు ప్రకటించారు. దీంతో వారిద్దరు తమ పదవులను కోల్పోయారు. అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయం సమీపంలో పటాకులు పేలుస్తూ సంబురాలు చేసుకునారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

గోదావరిఖని,ఫిబ్రవరి 16: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినఆన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గంలో శనివారం సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ 11 గంటలకు మెడికల్ కళాశాలలో రోగులకు పండ్లు పంపిణీ 12 గంటలకు విలేజి అంతర్గాంలో గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా పేద మహిళ నూతన ఇల్లు బహుమతిగా అందించనున్నామని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పెద్దపల్లిలోని పార్టీ కార్యాలయంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.

## ఇన్‌స్పైర్ అవార్డుకు గాయత్రి విద్యార్థులు



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సైన్స్ అధికారి రవినందన్‌రావు

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌స్పైర్ అవార్డుకు పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు జంగపల్లి సాత్విక, ఉప్పు వైష్ణవి ఎంపికైనట్లు చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. వీరు 'రైలు ప్రమాద నిరోధకం' 'వరదలను ముందే పసిగట్టే డిటెక్టర్' అనే అంశాలపై చేసిన ప్రయోగాలు జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు వివరించారు ఎంపికైన విద్యార్థులకు రూ. 10వేల నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసాపత్రాలు వచ్చినట్లు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను జిల్లా సైన్స్ అధికారి బీ రవినందన్‌రావు, చైర్మన్ శ్రీనివాస్ అభినందించారు. కరస్పాండెంట్ అల్లెంకి రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, గైడ్ టీచర్ రేష్మా, రజియుద్దీన్, స్రవంతి, నవీన్ ఉన్నారు..

## ఎంపీడీవోకు సన్మానం


ఎంపీడీవోను సన్మానిస్తున్న ఎంపీపీ, అధికారులు, నాయకులు

ధర్మారం,ఫిబ్రవరి16: బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో జయశీలను మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. ఎంపీడీవో జయశీల రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ కాగా ఆమెకు వీడ్కోలు పలికారు. 2022లో కేంద్ర ప్రభుత్వం నుంచి మండలం పంచాయతీ రాజ్ దీన్‌దయాళ్ అవార్డు సాధించడంలో ఆమె ఎంతో కృషి చేశారని ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, పీఏసీఎస్ చైర్మన్ బలరాంరెడ్డి దంపతులు కొనియాడారు. తహసీల్దార్ రజిత, పత్తిపాక పీఏసీఎస్ చైర్మన్ నోముల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు బెల్లాల రోజారాణి, తాళ్లపల్లి భద్రమ్మ, దాడి సదయ్య, మిట్ట తిరుపతి, బద్దం అజయ్‌పాల్ రెడ్డి,కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ పాల్గొన్నారు.

## టీజీవో ప్రాథమిక సభ్యత్వ నమోదు

పెద్దపల్లి, ఫిబ్రవరి16: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రాథమిక సభ్యత్వ నమోదును పెద్దపల్లి ఆర్‌అండ్ బీ గెస్ట్ హౌస్‌లో టీజీవో వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, మాజీ ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్‌కు మొదట సభ్యత్వం ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అలివేణి, రవూఫ్ ఖాన్, రవీందర్ రెడ్డి, కుమార స్వామి, రామచంద్రారెడ్డి, కవిత, సుగుణ, విజయ, విజయపాల్ రెడ్డి, నర్సింహచారి, సురేందర్, శ్రీనివాస్, దత్తాత్రి పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలు

జ్యోతినగర్, ఫిబ్రవరి 16: రామగుండంలోని రాముని గుండాల కొండపై స్వయంభువుగా వెలిసిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు నిర్వహించారు. అర్చకులు శేషయ్య, వెంకటేశ్వర్లు పూజలు చేశారు. సూర్యప్రభ వాహన పల్లకీ మీద శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను కొండపై కోలాటం, భజన సంకీర్తనలు, రేవతి కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఊరేగించారు. అనంతరం స్వామివారికి సుదర్శన చక్రస్నానం చేయించారు. పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఆలయ కమిటీ సభ్యులు తిరుపతి, రవీందర్‌గౌడ్, శివప్రసాద్, నరేశ్‌గౌడ్, సురేఖ, శ్రీనివాస్, గంగాధర్, లింగయ్య, భక్తులు ఉన్నారు.